

# నవభూమి పాలమూరు

అనుబంధం

18 ఫిబ్రవరి,2025 మంగళవారం పేజీలు:2

www.epaper.navabhoomi.in

## దశాబ్దాల కల సాకారం చేసిన కారణజన్ముడు

# కేసీఆర్



**అయిజ-నవభూమి ఫిబ్రవరి 17:** జాతి ప్రజలను జాగృతం చేసి దశాబ్దాల కలను సాకారం చేసిన జాతిపిత తెలంగాణ తొలి సీఎం కేసీఆర్ అని అలంపూర్ ఎమ్మెల్యే విజయుడు అన్నారు. పదేండ్లు రాష్ట్రంలోని సబ్బండ వర్గాలకు ఆశాదీపంగా నిలిచిన కేసీఆర్ తెలంగాణ ప్రజల్లో కారణజన్ముడిగా చరిత్రలో నిలిచాడని పేర్కొన్నారు. బీఆర్ఎస్ అధినేత, తెలంగాణ రాష్ట్ర సాధకుడు, రాష్ట్ర తొలి సీఎం కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు 71వ జన్మదినం సందర్భంగా సోమవారం అయిజ పట్టణం బాలుర ఉన్నత పాఠశాలలో బీఆర్ఎస్వీ ఆధ్వర్యంలో పలు కార్యక్రమాలు నిర్వహించారు.బీఆం ఎస్వీ ఆధ్వర్యంలో వృక్షార్చన, బీఆర్ఎస్ యువజన నాయకుల ఆధ్వర్యంలో నిర్వహించిన రక్తదాన శిబిరాన్ని ఎమ్మెల్సీ చల్లా వెంకట్రామిరెడ్డితో కలిసి ఎమ్మెల్యే విజయుడు శిబిరం ప్రారంచారు. అటుపై వృక్షార్చనలో భాగంగా మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సకల జనుల ఆకాంక్షలకు అనుగుణంగా పదేండ్లపాటు పరిపాలన కొనసాగించారన్నారు. నదీ జలాలను బీళ్లకు మళ్లించి రైతన్నను రాజు చేసిందే కేసీఆర్ అన్నారు. పదేండ్లలోనే రాష్ట్రాన్ని దేశంలోనే అగ్రగామిగా నిలిపిన ఘనత కేసీఆర్‌కే దక్కిందన్నారు. అంతకుముందు రక్తదాన శిబిరంలో కేసీఆర్ బర్త్ డే సందర్భంగా కేక్ కోసి ఎమ్మెల్సీకి, బీఆర్ఎస్ నాయకులకు తినిపించారు.రా ష్ట్రానికి కేసీఆరే శ్రీరామరక్ష: ఎమ్మెల్సీ చల్లా వెంకట్రామిరెడ్డి తెలంగాణ బంగారు తెలంగాణగా మారాలంటే కేసీఆర్‌తోనే సాధ్యమవుతుందని, అందుకే తెలంగాణ రాష్ట్రానికి కేసీఆరే శ్రీరామరక్ష అని ఎమ్మెల్సీ చల్లా వెంకట్రామిరెడ్డి అన్నారు. సబ్బండ వర్గాల సంక్షేమమే ధ్యేయంగా పదేండ్లు పరిపాలన కొనసాగించాడని, నేడు ప్రతి తెలంగాణ పౌరుడు కేసీఆరే కావాలని ఆకాంక్షిస్తున్నారని పేర్కొన్నారు. కేసీఆర్ వందేళ్లు ఆయుస్సు పోసుకుని తెలంగాణను కాపాడేలా శక్తి సామర్థ్యాలు ఇవ్వాలని భగవంతుణ్ణి కోరుకుంటానని తెలిపారు.



## కేసీఆర్ జన్మదిన వేడుకలు కేక్ కట్ చేసి సంబరాలు

### శ్రీరంగాపురం మండల బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో

# కేసీఆర్ జన్మదిన వేడుకలు



**శ్రీరంగాపూర్- నవభూమి:**17 ఫిబ్రవరి సోమవారం రోజు ఉదయం 9 గంటలకు అంబేద్కర్ చౌరస్తానందు కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేస్తూ, ఆయన పుట్టినరోజు సందర్భంగా ఎంఆర్ఓ కార్యాలయం ముందు చెట్లు నాటి ఆయన పుట్టినరోజు కానుకగా ఇవ్వడం జరిగింది. ఆయన పుట్టినరోజు సందర్భంగా గ్రామ రైతులు అధిక సంఖ్యలో పాల్గొని కెసిఆర్ పాలన మళ్లీ రావాలని కోరుతూ కెసిఆర్ గారిని దీవించడం జరిగింది. పుట్టినరోజు సందర్భంగా రైతుల ఆధ్వర్యంలో పార్టీ కార్యకర్తలు కేక్ కటింగ్ చేసి రైతులకు తినిపించడం జరిగింది. తెలంగాణ రాష్ట్రా సాదకుడు.వ్యవసాయానికే సాయం చేసిన కారణజన్ముడు.10 సంవత్సరాల పాలనలోనే తెలంగాణను దేశానికి ఆదర్శంగా నిలిపిన దార్శనికుడు.బీఆర్ఎస్ పార్టీ అధినేత, గులాబీ దళపతి తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి శ్రీ కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు గారికి హృదయపూర్వక జన్మదిన శు భాకాంక్షలు తెలియజేస్తూ ఆయన చిత్రపటానికి పాలాభిషేకం చేయడం జరిగింది. మీ పదేళ్ల పాలన ఒక స్వర్ణయుగం.మీ ప్రతి పథకం దేశానికి ఆదర్శం. రూపకల్పనలో వినూత్నం... ఆచరణలో అద్వితీయం అమలులో విప్లవాత్మకం.జాతి ప్రజలను జాగృతం చేసిన జననేత.దశాబ్దాల స్వరాష్ట్ర కలను సాకారం చేసిన జాతిపిత మాజీ ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ అధినేత శ్రీ కల్వకుంట్ల చంద్రశేఖర్ రావుకి హృదయపూర్వక జన్మదినం సందర్భంగా కేక్ కట్ చేసి రైతులకు మరియు పార్టీ కార్యకర్తలకు తినిపించడం జరిగింది.కేసీఆర్ జన్మదిన సందర్భంగా శ్రీరంగాపూర్ మండల పార్టీ ఆధ్వర్యంలో రైతులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొనడం జరిగింది.ఈ కార్యక్రమంలో మండల పార్టీ నాయకులు సింగిల్ విండో చైర్మన్ జగన్నాథం నాయుడు, మండల పార్టీ అధ్యక్షులు ఆర్ వెంకటస్వామి, రైతుబంధు సమితి మాజీ అధ్యక్షులు గౌడ నాయక్, మండల నాయకులు పృథ్వీరాజ్, సోషల్ మీడియా మండల కన్వీన పర్వతాలు, సోషల్ మీడియా మండల కార్యదర్శి విష్ణు సాగర్, సింగిల్ విండో మాజీ చైర్మన్ సుదర్శన్ రెడ్డి, మాజీ సర్పంచులు బక్కన, కో ఆప్షన్ నెంబర్ ఎండి ఆరిఫ్ ,మాజీ ఉప సర్పంచ్ శివసాగర్, మాజీ ఎంపీటీసీ జలీల్, నాయకులు మంగలి శ్రీనివాసులు, శ్రీనివాస్ గౌడ్, సంపత్ కుమార్ నాయుడు, వెంకటేష్ నాయుడు, రంగస్వామి యాదవ్ , మండల పార్టీ ప్రధాన కార్యదర్శి అర్జున్ యాదవ్, విజయ్ కుమార్ రెడ్డి, పాల రాజు, ఎస్ చంద్రయ్య, పసుల కుర్మయ్య, రైతులు కాల నరసింహ,, జె .బాలయ్య, గుంటి గోపాల్ , శివయ్య, బోలమని రంగన్న, ఎండి ఖాదర్, బిచ్చన్న, ఆల్టెక్ అంజి, కృష్ణ ముదిరాజ్, పరశురాం, కురుమన్న, రాము యాదవ్, రాఘవేందర్, శరత్ లో ఈ కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది.


నవభూమి



# మండల కేంద్రంలో ఘనంగా మాజీ సీఎం కేసీఆర్ జన్మదిన వేడుకలు







**వీపనగండ్ల ఫిబ్రవరి 18 నవభూమి** తెలంగాణ రాష్ట్ర సాధకుడు,రాష్ట్ర జాతిపిత,రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ జన్మదిన వేడుకలను వీపనగండ్ల మండల కేంద్రంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు ఘనంగా నిర్వహించారు. జన్మదినం సందర్భంగా కేక్ కటింగ్ చేసి సంబరాలు నిర్వహించారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు సత్యనారాయణ గౌడ్,బీఆర్ఎస్ పార్టీ మండల నాయకులు ముంత మల్లయ్య మాట్లాడుతూ,,, మాజీ ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్ రెడ్డి ఆదేశాల మేరకు మండల కేంద్రంలో నాయకుల సమక్షంలో కేసీఆర్ జన్మదిన వేడుకలు ఘనంగా జరుపుకుంటున్నామని అన్నారు. అలాగే మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ తెలంగాణ రాష్ట్రం కోసం ప్రాణ త్యాగానికి సిద్ధపడి రాష్ట్రం సాధించుకున్నామని అన్నారు. అలాగే తెలంగాణ ప్రజలు కన్న కలలు సాకారం కావాలంటే రాబోవు రోజుల్లో కేసీఆర్ మళ్లీ అధికారంలోకి రావాలని ఈ సందర్భంగా అన్నారు.భగవంతుడి ఆశీర్వాదంతో నిండు నూరేళ్లు చల్లగా, ఆయురోగ్యాలతో ఉండాలని టిఆర్ఎస్ పార్టీ మండల నాయకులు కార్యకర్తలు అన్నారు. ఈ కార్యక్రమంలో కొల్లాపూర్ మార్కెట్ యార్డ్ డైరెక్టర్ మాజీ అధ్యక్షుడు చాపల సాయిబాబా బీఆర్ఎస్ సీనియర్ మండల నాయకులు ఎత్తం బాలస్వామి, బిఆర్ఎస్ పార్టీ యువ నాయకులు ముంత శివ, వేణుమాధవ్ రెడ్డి, రాజు రెడ్డి,వేటూరి కురుమయ్య, సాకలి కృష్ణయ్య,అయ్యన్న, మీసాల రాము, నరేందర్, శేఖర్, జే కృష్ణయ్య, ఆయా గ్రామాల గ్రామ అధ్యక్షులు యువ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# కేసీఆర్ జన్మదిన వేడుకలు కేక్ కట్ చేసి సంబరాలు చేసుకున్నమండల అధ్యక్షుడు సత్యనారాయణ గౌడ్

## రైతుబంధు సమితి సమన్వయ మాజీ అధ్యక్షుడు ముంత మల్లయ్య యాదవ్

**వీపనగండ్ల, ఫిబ్రవరి 18 నవభూమి:** వీపనగండ్ల మండల కేంద్రంలోని సామాజిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో తెలంగాణ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి కే చంద్రశేఖర రావు 71 వ జన్మదిన సందర్భంగా రైతుబంధు సమితి సమన్వయ మాజీ అధ్యక్షుడు ముంత మల్లయ్య యాదవ్, బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు సత్యనారాయణ గౌడ్ వృద్ధులకు, గర్భిణీ స్త్రీలకు పండ్లు, బ్రెడ్ ప్యాకెట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ,,, కెసిఆర్ ఆధ్వర్యంలోని బిఆర్ఎస్ పార్టీ వచ్చే స్థానిక ఎన్నికలలో విజయం ఖాయమని అన్నారు. అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు ఎలాంటి ఆంక్షలు లేకుండా అందరికీ రైతు భరోసా, రైతు రుణమాఫీ ఇవ్వాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ వార్డ్ మెంబర్ వి నారాయణరెడ్డి, ఆవుల రామచంద్ర, నరేందర్, రాము, విష్ణు, శేఖర్, ఎండి రుక్కుమ్దీన్ పాల్గొన్నారు.



# కల్వరాల గ్రామ పరిధిలో కేఎల్ఐ, భీమా కెనాల్‌లో పెరిగిన జమ్మూ ను తొలగించండి

## ఎస్ఈకి వినతి పత్రం అందజేసిన పర్యాటకశాఖ అధికారి కల్వరాల నరసింహ



**వీపనగండ్ల ఫిబ్రవరి 18 నవభూమి** వీపనగండ్ల మండల కల్వరాల గ్రామ పరిధిలోని.కే ఎల్ ఐ ,భీమా కెనాల్ లలో జమ్మూ పెరగడం వలన రైతులకు సాగునీటి సరఫరా లో ఇబ్బందులు ఉన్నాయని వెంటనే కాలువలో పూడిక తీత పనులు చేయాలని ప్రియదర్శిని జూరాల ప్రాజెక్ట్ ఎస్ ఇ కి నాగర్ కర్నూలు జిల్లా పర్యాటక శాఖ అధికారి కల్వరాల నరసింహ వినతిపత్రం అందజేశారు.త్వరలోనే సంబంధిత కాంట్రాక్టర్ తో మాట్లాడి దీనిపై పరిష్కారిస్తానని నీటి పారుదల శాఖ ఎస్ ఈ అన్నారు.

# తాళం వేసిన ఇంట్లో దొంగలు పడ్డారు..!



**దేవరకద్ర–నవభూమి** మండల కేంద్రంలోని బీసీ కాలనీలో ఆదివారం రాత్రి తాళం వేసిన ఇంట్లో దొంగలు పడ్డ సంఘటన చోటుచేసుకుంది. దేవరకద్ర ఎస్సై నాగన్న తెలిపిన వివరాల ప్రకారం బీసీ కాలనీ వాసి రాపతి రాఘవేందర్ .. కొన్ని రోజుల క్రితం ఇంటికి తాళం వేసి బతుకుదెరువు కోసం హైదరాబాద్‌కు వెళ్ళాడు. ఈ విషయం గ్రహించిన గుర్తు తెలియని దొంగలు ఇంట్లో తాళం పగులగొట్టి బీరువాలో ఉన్న వస్తువులను చిందర వందరగా పడవేశారు. బీరువాలో ఉన్న మూడు మాసాల బంగారం, ఇతర వస్తువులు, ఆభరణాలను దోచుకెళ్లినట్లు తెలిపారు. సోమవారం ఉదయం పక్కింటి వారు ఈ సంగతి గ్రహించి హైదరాబాద్‌లో ఉన్న బాధితునికి ఫోన్‌లో సమాచారం ఇచ్చారు. బాధితుడు పోలీసులకు ఫిర్యాదు చేయడంతో ఎస్సై క్లూస్ బృందం ద్వారా ఇంటిని పరిశీలించినట్లు తెలిపారు. బాధితుడి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకున్న దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై నాగన్న తెలిపారు.

# జనరల్ ఆసుపత్రికి ఎంఆర్ఐ

**మహబూబ్‌నగర్–నవభూమి :** ఎన్నాళ్ల నుంచో వేచి చూస్తున్న ఎంఆర్ఐ సేవలు జనరల్ ఆసుపత్రిలో అందుబాటులోకి రానున్నాయి. దీంతో ఉమ్మడి జిల్లా పేద ప్రజలకు ఆర్థిక భారం తగ్గనుంది. ఎంఆర్ఐ యంత్రాన్ని జనరల్ మెడిసిన్ విభాగం వైపు వెనకభాగంలో ఏర్పాటు చేసేందుకు సన్నాహాలు చేస్తున్నారు. ఇందుకోసం ఇంజనీరింగ్, ఆయా యంత్రం కంపెనీల ప్రతినిధులు అనువైన స్థలాన్ని పరిశీలించారు. అయితే యంత్రం కొనుగోలుకు సంబంధించి టెండర్ల ప్రక్రియ కొనసాగుతుంది. ఈనెల 21 వరకు టెండరు దాఖలుకు చివరి తేదీగా నిర్ణయించారు. అన్ని పూర్తయితే మార్చి నెలాఖరు నాటికి ఎంఆర్ఐ సేవలు అందబాటులోకి రానున్నాయి. కాగా ఈ యంత్రం విలువ రూ.8 కోట్ల నుంచి రూ.10 కోట్ల వరకు ఉండవచ్చని అంచనా వేస్తున్నారు. అత్యాధునిక పరిజ్ఞానంతో 3.0 టెస్లా సామర్థ్యం కలిగి ఉన్నట్లు తెలుస్తోంది. అయితే టీఎస్ఎంఎస్ఐడీసీ ఆధ్వర్యంలో ఇందుకు సంబంధించిన టెండర్ల ప్రక్రియ కొనసాగుతోంది. ప్రస్తుతం ఆయా కంపెనీల ప్రతినిధులు, బిడ్డర్లు టెండర్లు దాఖలు చేశారు. ఈనెల 21 వరకు టెండర్లు దాఖలు చేసేందుకు చివరి తేదీగా నిర్ణయించారు. ఈ ప్రక్రియ పూర్తికాగానే ప్రభుత్వం నిధులు మంజూరు చేసే అవకాశం ఉంది.జనరల్ మెడిసిన్ విభాగం ప్రాంతంలో ఏర్పాటు ఎంఆర్ఐ యంత్రం ఏర్పాటు చేయాలంటే దానికి అనుకూలమైన స్థలం ఉండాలి. ఇందుకోసం ముందుగా రేడియాలజీ హబ్‌ను అనుకున్నారు. అంతేకాకుండా ఏర్పాటు కోసం కొన్ని నిర్మాణ పనులు చేయాల్సి ఉంటుంది. ఇందుకోసం ఎంత ఖర్చు అవుతుందనే విషయంపై టీఎస్ఎంఎస్ఐడీసీ అధికారులతో ప్రతిపాదనలు తయారు చేయించారు. కానీ ఖర్చు దాదాపు రూ.1.50 కోట్ల వరకు అవుతుండడంతో దాన్ని క్యాన్సల్ చేశారు. మళ్లీ జనరల్ మెడిసిన్ విభాగం ప్రాంతంలో ఓ పెద్ద హాలును చూశారు. ఇందులో ఏర్పాటు చేస్తే ఖర్చు తక్కువ అవుతుందని భావించి అక్కడే ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. అయితే విప్రో కంపెనీకి చెందిన ప్రతినిధులు, ఇంజనీర్లు వచ్చి స్థలాన్ని కూడా పరిశీలించారు. వారు కూడా అక్కడే ఏర్పాటు చేసేందుకు అంగీకరించారు.తీరనున్న ఆర్థిక భారం ఉమ్మడి జిల్లాల్లో జనరల్ ఆసుపత్రులు, మెడికల్ కళాశాలలు అయినప్పటికీ మెరుగైన వైద్యం కోసం పాలమూరుకే వస్తున్నారు. దీన్ని దృష్టిలో ఉంచుకొని రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ, మహబూబ్‌నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి ఎంఆర్ఐ యంత్రాన్ని ఖచ్చితంగా తేవాలని పట్టుబట్టారు. ఈ మేరకు ప్రభుత్వంతో మాట్లాడి మంజూరు చేయించారు. అయితే జనరల్ ఆసుపత్రిలో ఈ యంత్రం అందుబాటులోకి వస్తే నిరుపేదలకు ఆర్థిక భారం తగ్గుతుంది. బయటి డయాగ్నోస్టిక్ సెంటర్లలో ఎంఆర్ఐ కోసం రూ.6 వేల వరకు వసూలు చేస్తున్నారు. జనరల్ ఆసుపత్రిలోకి ఎంఆర్ఐ సేవలు వస్తే ఎంతోమంది నిరుపేదలకు మెరుగైన వైద్యసేవలు అందుతాయి. ప్రస్తుతం ఆసుపత్రిలో అన్ని రకాల యంత్రాలు ఉన్నాయి.మార్చి నెలాఖరు నాటికి అందుబాటులోకి సేవలు..టెండర్ల ప్రక్రియ పూర్తయితే టీఎస్ఎంఎస్ఐడీసీ ద్వారా యంత్రం జిల్లాకు చేరుతుంది. అది చేరిన వెంటనే ఇన్‌స్టాలేషన్ ప్రక్రియను వేగవంతం చేస్తాం. అన్ని పూర్తిచేసి మార్చి నెలాఖరు నాటికి ఎంఆర్ఐ సేవలు అందుబాటులోకి తెస్తాం.

